

3 లో

## ప్రజా పాలన షెడ్యూల్

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 28, డిసెంబర్ 2023 పేజీలు: 04

## ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా..

# కృషి చేయాలి

2 లో



### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 27:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులందరికీ సక్రమంగా అందే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి అభివృద్ధి కోసం, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు పరిచేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు లబ్ధిదారులకు ఈ పథకాలను రాజకీయాలకు అతీతంగా అందే విధంగా కృషి చేయాలన్నారు.

## బోనకల్ మండలంలో రక్తదాన శిబిరం విజయవంతం





2 లో

## ప్రజా పాలనతో ఆరు గ్యారెంటీలను

# సద్వినియోగం చేసుకోవాలి



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)**
**ఆర్ భరత్ డిసెంబర్ 27**

అచ్చంపేట నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట నియోజకవర్గం ప్రజలకు తెలియజేయడమేమనగానే ప్రజా ప్రభుత్వం కొలువైన నెలరోజుల్లోనే అభయహస్తం గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టింది.డిసెంబర్ 28,2023 నుండి జనవరి 6, 2024 వరకు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుంది కాబట్టి నియోజకవర్గ హారులైన ప్రజలు అందరూ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నారు .ఈ ప్రజా పాలన దరఖాస్తులో మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత గ్యారంటీల లబ్ధికొరకు అప్లై చేసుకోవచ్చు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల రూ.2500 ఆర్థిక సహాయం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్.రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా రైతులకు,

2 లో

## ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామస్థాయిలో

# సద్వినియోగం చేసుకోండి



**చోప్పకట్టపాలెం గ్రామ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు**

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 27:


కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రం శెట్టి సుబ్బారావు ప్రజలను కోరారు.ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతర మంత్రివర్గ సహచరుల చేతుల మీదుగా డిసెంబర్ 28న 'ప్రజాపాలన' కార్యక్రమం ప్రారంభం అవుతున్నది అని 28 డిసెంబర్, 2023 నుండి 6 జనవరి, 2024 వరకు ప్రజల నుండి దరఖాస్తుల గ్రామ సభలో స్వీకరిస్తారు ఈనెల 28 నుండి జనవరి ఆరో తేదీ వరకు నిర్వహించే ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు విజయవంతం చేయాలని ప్రజల కు విజ్ఞప్తి చేశారు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపరిచే దశలో ప్రజా పాలన గ్రామసభలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సభల ద్వారా ప్రజల గృహలక్ష్మి , ఇందిరమ్మ ఇల్లు, ఇలా ఆరు పథకాలు దరఖాస్తులను గ్రామ సభల ద్వారా అధికారులకు అందజేయాలన్నారు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ప్రజాపాలన గ్రామసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**కలకోట గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**కలకోట గ్రామ సర్పంచ్ యంగల దయామణి**



ప్రజాపాలన కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలకోట గ్రామ సర్పంచ్ యంగాల దయామని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కృషి చేస్తుంది అని ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడం శుభ పరిణామం అన్నారు. జనవరి మూడవ తేదీన గ్రామంలో గ్రామ సభ నిర్వహించి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హతలైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా స్వీకరించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ యంగాల దయామని మరియు ఉపసర్పంచ్ హరిత తెలిపారు.



## ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా కృషి చెయ్యాలి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

మండలంలోని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 28 ప్రజా పాలన మొదలవుతుందని ప్రజాపాలనకు ప్రజలు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి జడ్పీటీసీ రంగు కుమార్ తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ స్థానిక సర్పంచ్ గారి నరసయ్య వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనతో ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు ప్రతి ఏటా వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు వరి పంటకు 500 రూపాయల బోనస్.ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేనివారికి ఇంటి స్థలం, 5 లక్షల రూపాయల సాయం ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు 250 చదరపుగజాల ఇంటి స్థలం.గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్.చేయూత పథకం కింద నెలకు 4000 రూపాయల పింఛన్ మరియు దివ్యాంగులకు 6000 రూపాయల పింఛన్.ప్రగతి పథం సకల జనహితం మన ప్రజా ప్రభుత్వం దేహము అని తెలియజేయడం జరిగినది.

## బట్టి విక్రమార్కతోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి...!

**ప్రజా పాలనను ప్రజలు విజయవంతం చేయాలి**

**కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు - బొబ్బిళ్ళపాటి బాబురావు**

(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి,మాగి ముఖేష్,ఎర్రుపాలెం డిసెంబర్ 27



గత బరాస ప్రభుత్వంలో పదేళ్లు నియోజకవర్గ అభివృద్ధి జరగలేదని స్థానిక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబురావు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈనెల 28 నుండి జనవరి ఆరో తేదీ వరకు నిర్వహించే ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు విజయవంతం చేయాలని ప్రజల కు విజ్ఞప్తి చేశారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపరిచే దశలో ప్రజా పాలన గ్రామసభలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సభల ద్వారా ప్రజల గృహలక్ష్మి , ఇందిరమ్మ ఇల్లు, ఇలా ఆరు పథకాలు దరఖాస్తులను గ్రామ సభల ద్వారా అధికారులకు అందజేయాలన్నారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ప్రజాపాలన గ్రామసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బోనకల్ మండలంలో రక్తదాన శిబిరం

# విజయవంతం

**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో**

(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి, మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 27:



స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి మరియు బోనకల్ మండల యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది.ఈ రక్తదాన శిబిరానికి యువత మరియు వివిధ గ్రామాల నుంచి నాయకులు పాల్గొని తమ మానవతాన్ని చాటుకున్నారు. రక్తదాన శిబిరం నిర్వాహకులు చాలావరకు రక్తం దానం చేసినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్,బద్రు నాయక్,మండల జడ్పిటిసి సుధీర్ బాబు రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ నిత్యం ఎంతోమంది రక్తం దొరకక తనువు చాలిస్తున్నారని ప్రతి ఒక్కరూ ఏడాదిలో రెండుసార్లు రక్తదానం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పూర్ణచంద్రరావు, ఎంపీడీవో అశోక్,ఆర్ఏ లక్ష్మణరావు వివిధ గ్రామాల సెక్రటరీలు రక్తదానం చేసిన వారందరికీ మరియు ఈ రక్తదాన శివరం ఏర్పాటుచేసిన ఇరుగు నవీన్,తగరం రమేష్ కు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్,మహేష్,సాయికిరణ్, వేలాద్రి,సత్యానందం,గౌతమ్ గవర్నమెంట్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాంత్రికరణ పద్ధతితో ఖర్చులు ఆదా!

## -ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 27:



రైతులు వ్యవసాయ రంగంలో యాంత్రికరణ పద్ధతి ఉపయోగించడం ద్వారా చాలావరకు ఖర్చులు ఆదా చేసుకోవచ్చు అని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం ఈర్లదిన్నె గ్రామానికి చెందిన మేకల వెంకట్ రెడ్డి కొనుగోలు చేసిన వరి నాటు యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో మూస పద్ధతిని పాటించి అధికమైన ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ క్రమంలో ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి యాంత్రికరణ పద్ధతిని ఎంపిక చేసుకుంటే చాలా వరకు ఖర్చు ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన పథకం ద్వారా బ్యాంకుల నుంచి లోన్ సదుపాయంతో రైతులకు వరి నాటు యంత్రాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, రైతులు ఈ యంత్రంపై దృష్టి సారించి ఉపయోగిస్తే వరి నాట్లను సులువుగా వేసుకునేందుకు ఉపయోగపడుతుందని ఆయన సూచించారు. యంత్రం పూర్తి ధర 16.10 లక్షల అవుతుందని ఇందులో 3 లక్షలకు పైన రాయితీ లభిస్తుందని రైతులు ఈ యంత్రంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు అరుణ్, కృష్ణమూర్తి నాయకుడు గొల్ల వెంకటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెపోటుతో మృతి

మిర్యాలగూడ డిసెంబర్ : 28 (నేటి ఫోకస్ న్యూస్)

మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు గుండెపోటుతో స్వర్గస్థులు అవడంతో వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన యన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ వీరి వెంట బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు అన్నభిమోజు నాగార్జున చారి, చిర్ర మల్లయ్య యాదవ్, చౌగాని బిక్షం గౌడ్, కౌన్సిలర్లు, యన్ బి ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులున్నారు.

# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోండి కమిషనర్ పీ.సరస్వతి

తొర్రూర్,(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 27:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజాపాలన లో భాగంగా వివిధ సంక్షేమ పథకాలను ఐదు గ్యారెంటీ ల ను ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో అప్లికేషన్ల స్వీకరణ ప్రారంభించడం 28 నుంచి 6 వ తారీకు వరకు జరుగుతుందని అన్నారు. అన్ని వార్డులలో వార్డ్ సభలు నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు రెండు వార్డులో రెండు టీమ్స్ కమిషనర్ మరియు మేనేజర్ ఆధ్వర్యంలో ఉదయం రెండు మధ్యాహ్నం రెండు వార్డులు వార్డ్ సభలు నిర్వహించబడతాయని 28వ తారీకు నాడు1.2.3.4 వార్డులలో 29 వ తారీకు 5 6 7 8 వార్డ్ లు 30 తారీఖు నాడు 9 10 11 12 వార్డులు 2 వ తారీఖు 13 14 15 16 వ వార్డులలో నిర్వహించడం జరుగుతుంది. 31/12/2023.1/1/2024 తేదీ లు పబ్లిక్ హాలిడే ఉండును.. డిసెంబర్ 28 తారీకు నుండి జనవరి 6 వ తారీఖు వరకు అప్లికేషన్ వార్డ్ వైస్ గా స్వీకరించబడతాయని అన్నారు కావున పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని అన్నారు.

# ప్రజా పాలన షెడ్యూల్




పాలకుర్తి,(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 27:

రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా 6 గ్యారెంటీలకు సంబంధించిన లబ్దిదారులను ఎంపిక చేసేందుకు నేటి నుంచి ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో పాలకుర్తి మండలానికి సంబంధించిన ప్రజా పాలన షెడ్యూల్ ను బుధవారం అధికారులు రిలీజ్ చేశారు. నేటి నుంచి జనవరి 6 వరకు కొనసాగే ప్రజా పాలన కార్యక్రమ షెడ్యూల్ గ్రామాల వారీగా ఈ విధంగా ఉంది. ఈ నెల 28 తారీఖున చెన్నూరు, గుడికుంట తండా, గూడూరు, గోపాలపురం, వావిలాల, నారబోయిన గూడెం గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ఈ నెల 29న విస్నూరు, చీమలబాయి తండా, తిరుమలగిరి, నర్సింపురం తండా, మల్లంపల్లి, హత్యాతండాల్లో నిర్వహించనున్నారు. అదేవిధంగా ఈ నెల 30న పాలకుర్తి, ఈరవెన్ను, బమ్మెర, కొండాపురం గ్రామాల్లో.. అలాగే జనవరి 2న దర్దెపల్లి, తీగారం, తొర్రూరు, లక్ష్మినారాయణపురం,

టీఎస్కే తండా, పెద్ద తండా (కే) గ్రామాల్లో నిర్వహిస్తారు. అదేవిధంగా జనవరి 3న మైలారం, హరిజన కాలనీ (విష్ణుపురం), శాతాపురం, దుబ్బతండా (ఎస్పీ), అయ్యంగారిపల్లి, మంచుప్పుల గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం ఉండగా.. జనవరి 4న వల్మిడి, సిరిసన్నగూడెం, కోతులబాద, ముత్తారం, పెద్దతండా (బీ), భీక్యానాయక్ పెద్ద తండాల్లో నిర్వహిస్తారు. అలాగే జనవరి 5న రాఘవపురం, కిష్టాపురం తండాల్లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మండలవ్యాప్తంగా మొత్తం 15,525 కుటుంబాల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోనున్నారు. అందుకోసం అన్ని గ్రామాల్లో కలిపి మొత్తం 143 కౌంటర్లు ఏర్పాటు చేశారు.

# అచ్చంపేట నియోజకవర్గం లోని ప్రజాపాలనపై ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం

అచ్చంపేట నియోజకవర్గం( నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 27



అచ్చంపేట రెవిన్యూ డివిజనల్ ఆఫీసులో డివిజన్ పరిపాలన అధికారి శ్రీనివాసుల అధ్యక్షతన 28వ తారీకు నుండి ప్రారంభం కావున ప్రజా పాలన గ్రామసభల గురించి అవగాహన కల్పించడం జరిగినది. అదేవిధంగా ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ఎలా తీసుకోవాలి మరియు వారికి అవగాహన కల్పించి తప్పులు లేకుండా తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలనిసూచించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల ప్రజాప్రతినిధులతో పాటు అచ్చంపేట మున్సిపాల్ చైర్మన్ నరసింహ గౌడ్ అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు పెదరా జెడ్పిహెచ్సి రాంబాబు నాయక్ కౌన్సిలర్లు మరియు తదితరులు పాల్గొనడం జరిగినది



# గొర్రెల పంపిణీ చేపట్టాలని ప్రజా పాలన అధికారులకు విజ్ఞప్తి చేయండి

### -గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 27:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నేడు గ్రామాలకు వచ్చే అధికారులకు గొర్రెల పంపిణీ చేపట్టి విధంగా విజ్ఞప్తి చేయాలని జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గొల్ల కురుమలకు మరింత ఆర్థిక చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. గ్రామాల్లో కొందరు డీడీలు చెల్లించి ప్రభుత్వ ఖాతాలో వారి డబ్బులు జమ అయ్యాయని ఆ తర్వాత ఎన్నికలు రావడంతో గొర్రెల పథకం నిలిచిపోయిందని ఆయన గుర్తు చేశారు. డీడీలు చెల్లించిన లబ్ధిదారులకు వెంటనే గొర్రెలు అందే విధంగా ప్రజా పాలనకు వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజా పాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగ నుండడంతో ఆలోపు లబ్ధిదారులకు న్యాయం చేయాలని లేకుంటే పది రోజుల్లో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తిరుపతయ్య యాదవ్ నాగేంద్ర యాదవ్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నాన్ గెజిటెడ్ వెటర్నరీ ఉద్యోగుల జిల్లా కార్యవర్గం ఎన్నిక

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 27:**



పశుసంవర్ధక శాఖ నాన్ గెజిటెడ్ వెటర్నరీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గాన్ని బుధ వారం జిల్లా పశువైద్య కార్యాలయంలో ఎన్నుకు న్నట్లు జిల్లా ఎన్నికల అధికారి బింగి సురేష్ తెలి పారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్. రవీం దర్ రెడ్డి, ఎస్. హరీష్ సహాధ్యక్షులుగా ఎండి.హ బీబ్, కోశాధికారిగా సత్యం ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి అభిషేక్ రెడ్డి, సహాధ్యక్షులు కేతావత్ రతన్, రాష్ట్ర కోశాధికారి సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డిలు వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మూగ జీవాలకు నిరంతరం సేవలందిస్తున్న నాన్ గెజిటెడ్ వెటర్నరీ ఉద్యోగుల సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని, 317 జీవో బాధితులకు ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు.

వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పోస్ట్ కు గెజిటెడ్ హోదా కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు జిల్లా పశువైద్యాధికారి మధుసూదన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీ ల హామీ అమలు

### -ఎమ్మెల్యే మేఘా రెడ్డి.

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 27:**



ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీల హామీ పథకాన్ని అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం వన పర్తి నియోజకవర్గం లోని అడ్డాకుల మండలం బలీదు పల్లి, కన్మనూర్ చిన్న మునగాలచేడు గ్రామాలతో పాటు ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు అడ్డాకుల మండల తహసిల్దార్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేసే పథకాలు అందాలంటే ప్రజా ప్రతినిధుల ఇంటి చుట్టూ అధికారుల చుట్టూ తిరగాల్సి ఉండేదని ఇప్పుడు అలాంటి వాటికి నూకలు చెల్లాయన్నారు. నేటి నుంచి ప్రారం భమయ్యే ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీలకు సంబం ధించిన దరఖాస్తుల స్వీకరణకు అర్హుల నుంచి అధికారులు స్వీకరిస్తారని చెప్పా రు. దరఖాస్తు చేసే లబ్ధిదారులకు తగిన వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.




# ప్రజాపాలనపై మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశం

### ముఖ్యఅతిథిగా:ఖమ్మం ఆర్డిఓ గణేష్

**(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 27:**

ప్రజా పాలనపై మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం ఆర్డీవో గణేష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రేపటినుండి మొదలుకానున్న ప్రజాపాలనను అధికారులు లబ్ధిదారుల వద్ద నుంచి దరఖాస్తులు తీసుకుంటూ వాటికి రసీదులు అందిస్తూ వారికి ఎటువంటి అసౌకర్యాలు కలాగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించడం జరిగింది. మండలంలో ప్రజా పాలన ప్రారంభం కానున్న గ్రామాల యొక్క తేదీల వివరాలు ముందుగానే ఆయా గ్రామ ప్రజలకు ప్రచారం ద్వారా తెలియపరచాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,ఎంపీడీవో బయ్యారపు అశోక్ తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఆర్ ఐ లు వివిధ శాఖల అధికారులు క్రింది స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టినరోజును పురస్కరించుకొని వికలాంగ వృద్ధునికి సహకారం అందించడం అభినందనీయం

### కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు వేర్పుల మహేందర్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 27:**



పుట్టినరోజును పురస్కరించుకొని వికలాంగ వృద్ధునికి సహకారం అందించడం అభినంద నీయం అని కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు వేర్పుల మహేం దర్ అన్నారు. బుధవారం తొర్రూరు మండలం కంటాయ పాలెం గ్రామంలో ఎవరూ లేని అనాధగా ఉంటున్న వికలాంగ వృద్ధుడు శివరాత్రి ఎల్లయ్యకు దారం లక్ష్మీప్రియ వెయ్యి రూపా యలు ఆర్థిక సహాయం అందజే శారు. ఈ సందర్భంగా పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని వృధా ఖర్చులు చేయకుండా అవసరార్థులను ఆదుకునేందుకు సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కుమార్తె పుట్టినరోజు సందర్భంగా వికలాంగ వృద్ధునికి సహాయం చేద్దామనే తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించడం వల్ల పిల్లలు కూడా సేవా దృక్పథాన్ని అలవర్చుకోవడమే కాకుండా మరింత మందికి స్ఫూర్తిగా నిలిచి ఇతరులు కూడా సేవ చేయాలనే ఆలోచన వస్తుందని అన్నారు. లక్ష్మీ ప్రియ తల్లిదండ్రులు దారం గాయత్రి మధు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.